## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



5 లో


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి


ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఖమ్మం

బుధవారం | 16 | ఏప్రిల్, 2025 | పేజీలు 5


# రైతులతో రాజకీయమా..!





కల్లూరు ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) : అకాల వర్షంతో తడిచి మొలకులు వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేయాలని మండలంలోని పుల్లయ్య బంజర శివాలయం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు.మంగళవారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,ఎకరానికి 20 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిర్లక్ష్యంతో ముందు చూపు లేకపోవడంతో అకాల వర్షాలకు జిల్లాలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.సకాలంలో బస్తాలు ఇవ్వకపోవడం,ట్రాన్స్ పోర్ట్ ఏర్పాటు చేయకపోవడం,మిలర్లను ఒప్పించటంలో విఫలంతో ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ఒక్క పుల్లయ్య బంజర కొనుగోలు కేంద్రంలోనే లక్ష బస్తాల ధాన్యం వర్షానికి తడిచిపోయిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిల్లాకు ప్రత్యేక అధికారిని నియమించి తడిచిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని అన్నారు.ఖాళీ గన్ని సంచులను అధికారుల పర్యవేక్షణ

-మిగతా 5లో

- లక్షల బస్తాల ధాన్యం తడిసిన కనికరం లేదు
- రైతులను ఏడిపించిన రాజ్యం సుభిక్షంగా ఉండదు
- బస్తాల దగ్గరా మీ రాజకీయం
- ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతాం
- కొయ్యని వరికి ఎకరాకు రూ. 20వేలు నష్ట పరిహారం ఇవ్వాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

## భూ భారతి సంబురాలు...!

పట్టణంలో భారీ ర్యాలీ

సీఎం మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం

2 లో





## నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలి

మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

4 లో

# భూ భారతి సంబురాలు...!

## పట్టణంలో భారీ ర్యాలీ
## సీఎం మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి లో నేలకొండపల్లి మండలం ను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేయటంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సంబురాలు నిర్వహించారు. తొలుత స్థానిక తహశీల్ కార్యాలయం నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బాణా సంచాలు కాలుస్తూ....నినాదాలు చేస్తూ సంబురాలు చేశారు. సీఎం రేవంత్రెడ్డి తో పాటు మంత్రులు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు... భూ భారతి చట్టం తో రైతుల సమస్యలు తీరుతాయని పేర్కొన్నారు. ధరణితో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ గా నేలకొండపల్లి మండలం ను ఎంపిక చేసినందుకు మంత్రి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వజ్జా రమ్య, జెర్రిపోతుల అంజిని,



శాఖమూరి రమేష్, కోడాలి గోవిందరావు, భద్రయ్య, వెంకన్న, మైశా శంకర్, బచ్చలకూరి నాగరాజు, బొందయ్య, బోయిన వేణు, రావెళ్ల కృష్ణారావు. ఈపూరి శ్రీనివాసరెడ్డి, యడవల్లి నాగరాజు, కడియాల నరేష్, గుండా బ్రహ్మం, ముండ్రా నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డు ఆఫీసర్‌కు సన్మానం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఉద్యోగ విరమణ పొందిన సత్తుపల్లి యూనిట్ హెూంగార్డు ఆఫీసర్ మిట్టపల్లి వాణి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా హెూం గార్డ్స్ యూనిట్ ఆఫీసర్ ఆర్ ఐ శ్రీ ఎం సురేష్, హెడ్ కానిస్టేబుల్ నవీన్ కుమార్, ఖమ్మం జిల్లా హెూం గార్డ్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను, జాతీయ ఉపాధ్యక్షులు ఈ వేంకటేశ్వర్లు, నీరజ, డి .రమేష్ డి.రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలం నీటి సరఫరాపై మున్సిపల్ కమిషనర్ సమీక్ష

**తగిన నీటి సరఫరా ఉండేలా తీసుకోవాల్సిన చర్యలపై మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణానికి తాగునీటి సరఫరా నిరవధికంగా కొనసాగేందుకు అవసరమైన ముందస్తు చర్యలు, జలాశయాల నీటి మట్టం, పంపింగ్ స్టేషన్ల పనితీరు, లీకేజీల నివారణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. కమిషనర్ గారు అధికారులకు పలువురు సూచనలు చేశారు. ముఖ్యంగా నీటి వృథా నివారణ, నిబంధనల మేరకు రేషన్ చేసిన సరఫరా, అత్యవసర సమయంలో ట్యాంకర్ల ద్వారా నీటి పంపిణీకి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పాలేరు రిజర్వాయర్లు 90 రోజులకు సరిపడా గ్రిడ్ నిలవలు ఉన్నాయి

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లు :** అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించుకోవడం కోసం 548 హ్యాండ్ బోర్స్ 76 పవర్ బోర్స్14 ట్యాంకర్లు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. మొత్తం కమనగరపాలక సంస్థ పరిధిలో 21 వాటర్ ట్యాంక్ కిగాను ఆరుగురు లైన్మెన్ వారి పైన పర్యవేక్షించడానికి ఏఈలు ను ఉంచి వాటర్ సప్లై అన్ని డివిజన్లో అందేలా కార్యాచరణ చేపట్టి నీటి పంపిణీ చేయడం జరుగుతుంది.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ఇచ్చిన హామీలు నెరవేస్తున్న ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలనేవి ప్రభుత్వ సంకల్పమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క హామీను నెరవేరుస్తూ కాంగ్రెస్ అంటేనే ప్రజా ప్రభుత్వం అని నిరూపిస్తున్న ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుకు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర మంత్రి మండలి సభ్యులు అందరికి ఖమ్మం కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ , చిత్ర పటాలకు పాలాభిషేకంచేసి,మిఠాయిలు పంచి బాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య లు మాట్లాడుతూ ఎన్నోసంవత్సరాలుగా పేరుకుపోయిన ఎస్సీ వర్గీకరణ మరియు ధరణి సమస్యలను కాంగ్రెస్ చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున జి ఓ విడుదల చేసి మాదిగ, మాదిగ ఉపకులాలకు,రైతులకు న్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ అని అన్నారు,ఉచిత బస్సు ప్రయాణం నుండి సాగుతున్న పాలన రిజర్వేషన్ల అమలు వరకు వచ్చామని ఆర్థిక పరంగా సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ వాటిని అధిగమిస్తూ అభివృద్ధి మరియు సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేస్తూ ప్రజా మన్ననలను పొందుతున్నామని చెప్పడానికి చాలా గర్వంగా ఉందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలను నెరవేర్చి విద్యా, ఉద్యోగ, స్థానిక రాజకీయాల్లో బడుగు బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు చట్టరూపం ఇవ్వడం జరిగిందని,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ద్వారా పేదబిడ్డలకు



నాణ్యమైన విద్య అందించాలని సంకల్పిస్తున్నామని అన్నారు. రైతుకు, రైతు కూలీలకు ఇందిరమ్మ భరోసాగా ఎకరాకు, ఏడాదికి రూ.12 వేల ఆర్థిక భరోసా ఇస్తున్నామని పేదవాడి ఆకలి తీర్చడమే కాదనీ ఆరోగ్యం, ఆత్మగౌరవం కాపాడాలని సన్నబియ్యం పథకానికి శ్రీకారం చుట్టడ జరిగిందని తెలిపారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా "ఇందిరమ్మ ఇళ్ల" పథకాన్ని ప్రారంభించామని, రైతు, పేద భూమికి హక్కు పై భరోసా ఇస్తూ%శొ% "భూ భారతి" కి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఇవ్వన్నీ చూసి ఓర్వలేక బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో బతకడమే కాంగ్రెస్ ప్రభుత్వ నిజమైన ఎజెండా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, టీపీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య , సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఆర్టిఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు రషీద్, ముక్రం,జిల్లా ఓబీసీ సెల్ ఉపాద్యక్షులు గజ్జి



సూర్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ,చామకూరి వెంకటనారాయణ, ముక్తార్ జోహార, హారికా నాయుడు,జిల్లా %ాజ% సెల్ ఉపాద్యక్షులు రాకేష్, నగర కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్,వాసిం,జెర్రిపోతుల అంజనీకుమార్,బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, సురేష్ నాయక్,జహీర్ భాయ్, శ్రీశైలం, సాదే శంకర్, పాషా, ఆదర్శ నాయుడు, మధు, పర్వత శ్రీనివాస్, ఉరుకొండ చంద్రిక, భవాని, లక్ష్మి రమాదేవి, సుకన్య,సమీరా,నసీమా, మరియు జిల్లా నలుమూలలనుండి విచ్చేసిన మండల ఎస్సీ సెల్ అద్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# అప్పుడు అక్రమం.. ఇప్పుడు సక్రమమా..!

**కాకరవాయిలో కనుమరుగవుతున్న గ్రామ కంఠం భూములు**

**గ్రామ కంఠం భూమికి గతంలో నోటీసులు జారీ చేసిన అధికారులు**

**చర్యలకు వెనకాడుతున్న రెవిన్యూ, పంచాయితీ అధికారులు**

**రెవెన్యూ అధికారులకు ముడుపులు ముడుతున్నాయని ఆరోపణలు**





**తిరుమలాయపాలెం, ఏప్రిల్, 15 ప్రజా జ్యోతి :** తిరుమలయపాలెం మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో కనుమరుగవుతున్న గ్రామ కంఠం భూములు. రెవిన్యూ అధికారులు అక్రమాలకు మద్ధతు పలుకుతున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. రెవిన్యూ అధికారులు ప్రభుత్వ భూమిని కాపాడాలని అధికార ప్రభుత్వం ఆదేశాలు జరిచేసిన ఆచరణలో పెట్టకపోవడం విస్మయానికి గురించేస్తుంది. మొదట అక్రమమని నోటీసులు జారీ చేసి, రెండు సంవత్సరాల తర్వాత సక్రమం ఎలా అయిందని గ్రామ ప్రజలలో ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో గ్రామ కంఠం భూములను ఆక్రమిస్తున్నారని గతంలో రెండున్నర సంవత్సరాల క్రితం జిల్లా కలెక్టర్ తోపాటు మండల అధికారులైన ఎంపీడీవో, తహసిల్దార్, మండల పంచాయతీ ఆఫీసర్, పంచాయతి సెక్రటరీలకు ఫిర్యాదు చేయడంతో వారి ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి గ్రామకంఠభూమిలో ఏటువంటి నిర్మాణాలు జరపవద్దని గతంలో నోటీసులు జారీ చేశారు. రెండు సంవత్సరాల కాలం పాటు ఏటువంటి నిర్మాణాలు జరగకుండా ఉన్న భూమి రెవెన్యూ అధికారుల వైఫల్యం వల్ల మరోసారి అక్రమానికి గురైందని. రెవెన్యూ అధికారులకు ముడుపులు ముట్ట చెబుతూ గ్రామ కంఠభూమిలో నిర్మాణాలు చేస్తున్నారని కాకరవాయి గ్రామానికి చెందిన తిరుమలాయపాలెం మండలం ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ ఊడుగుల మధు ఆరోపించారు. మంద బలం, ప్రభుత్వ అధికారుల బలం తోనే ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నారని ఆరోపణలు వేళ్ళు వెత్తుతున్నాయి. అక్రమానికి పాల్పడిన వారి మద్దతుదారులతో వాగ్మూలం తీసుకొని అనుమతులు ఏవిధంగా ఇచ్చారని ఊడుగుల మధు ఆరోపిస్తున్నారు. నిర్మాణాలు జరుపుతున్నవారిపై, వారికి మద్దతు తెలుపుతున్న రెవెన్యూ అధికారులపై, గ్రామకంఠం భూమిపై పూర్తిస్థాయిలో పరిశీలన చేసి అక్రమ నిర్మాణాలను ఆపివేయాలని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ను వేడుకుంటున్నారు.

# ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర ఓబిసి వైస్ చైర్మన్ హారిక నాయుడు





**ఖమ్మం ప్రతీనిధి, (ప్రజా జ్యోతి) :** సోమవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవ రెడ్డి భవన్ నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా అమలు చేసిన ఎస్ సి వర్గీకరణ జిఓ పాస్ చేసిన సందర్భంగా,భూ భారతి బి సి కులగణన నిర్వహించి బి సి లకు 42 శాతం రిజర్వేషన్ అసెంబ్లీ లో ఆమోదించడం,ఎస్సీ వర్గీకరణ అమలు ద్వార నిరుద్యోగ యువతకు నోటిఫికేషన్ జారీచేసి తద్వార సుమారు 20 వేల ఉద్యోగ పోస్ట్ ల భర్తీ కి అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న నిర్ణయాలకు సంతోషిస్తూ సంబరాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి.శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి సంబురాలు నిర్వహించారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు.బొందయ్య,బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల.వీరభద్రం,మైనారిటీ అధ్యక్షులు హుస్సేన్,సేవాదళ్ అధ్యక్షులు గౌస్, ఐ ఎన్ టి యూ సి అధ్యక్షులు కొత్తా.సీతారాములు,,కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నాయకులు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# పకృతి వైపరీత్యాల రీత్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రాకాసి తండాను పర్యవేక్షించిన జిల్లా వైద్యాధికారిని కళావతి భాయ్**

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 15, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా వరద ముంపు ప్రాంతాన్ని మంగళవారం డిఎంహెచ్ఓ కళావతి భాయ్ సందర్శించారు. గత సంవత్సరం సెప్టెంబర్ ఒకటవ తారీకు వచ్చిన వరదలకు గ్రామం మొత్తం అన్ని విధాలా భారీగా నష్టపోయిన సంఘటన విధితమే దీనిలో భాగంగా నెల రోజులపాటు శిబిరాలు పెట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించినారు. మరల అలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు ఏ విధంగా తీసుకోవాలి ఆరోగ్య జాగ్రత్తలు ఏ విధంగా పాటించాలి విపత్తులు జరిగినప్పుడు వాటిని వైద్యరంగం పరంగా మనం ఏ విధంగా ఎదుర్కోవాలి అనే విషయాల విషయమై అవగాహన కల్పించారు. అనంతరం తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సందర్శించి పలు రికార్డులను, హాజరు పట్టికలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ కళావతి భాయ్, పి ఓ ఎన్ సి డి డాక్టర్ రామారావు, ఏఎన్ఎం, డిపిఎం దుర్గా, హెచ్ ఈవో రామయ్య , పి హెచ్ ఎన్ నిర్మల జ్యోతి, హెచ్ ఈ ఓ వినయ్ కుమారి ఏఎన్ఎం రచ్చ సీత, అనిత, గ్రామస్తులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



## భారతితో రైతుల సమస్యలు పరిష్కారం చూపాలి

**తహశీల్దార్‌ను కలిసి ఘనంగా సన్మానించిన నాయకులు**



**నేలకొండపల్లి, ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం కు మంచి పేరు తీసుకరావాలని కాంగ్రెస్ నాయకులు తహశీల్దార్ కు వినతి పత్రం అందించారు. మంగళవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన 'స్థానిక తహశీల్దార్ వెంకటేశ్వర్లు ను మర్యాపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కొత్త చట్టం పట్ల స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. రైతుల కు అందుబాటులో ఉంటూ చట్టం ను అమలు చేసి ప్రభుత్వ ప్రతిష్టను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయుకులు జె గ్రిపోతుల అంజిని, రావెళ్ల కృష్ణారావు, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, యడవల్లి నాగరాజు, కడియాల నరేష్, దోసపాటి శేఖర్, కట్టెకోల నాగేశ్వరరావు, జెగ్రిపోతుల సత్యనారాయణ, కొత్తపల్లి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు మందలించినందుకు ఉరేసుకుని విద్యార్థి ఆత్మహత్య



**నేలకొండపల్లి, ఏప్రిల్ 15వ ప్రజా జ్యోతి :** తల్లిదండ్రులు మందలించారని... చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని నాచేపల్లి గ్రామానికి చెందిన నల్లగొండ యశ్వంత్ (18) అనే ఇంటర్ సెకండ్ హియర్ చదువు పూర్తి చేసిన విద్యార్థి ఇటీవల జరిగిన ఇంటర్ మీడియట్ పరీక్షలు వ్రాశాడు. పరీక్షలు అయినప్పటీ నుంచి తల్లిదండ్రుల మాట వినకుండా ఇష్టం వచ్చినట్లుగా తిరుగుతూ...తల్లిదండ్రలను దిక్కిరిస్తున్నాడు... ఈ నేపథ్యంలో మంచి మార్గంలో పయనించాలని వారు మందలించటంతో మంగళవారం నేలకొండపల్లి లోని బౌద్ధక్షేత్రం సమీపంలో ఓ వెంచర్ లో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. స్థానికులు గమనించి సమాచారం ఇవ్వటంతో పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని పంచనామా నిర్వహించారు. తండ్రి రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం ను స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో పోస్టుమార్టమ్ నిర్వహించారు. మృతదేహం పై కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పడి రోధిస్తున్న తీరు అందరిని కంట తడిపెట్టించింది

## నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలి

### మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



**తల్లాడ, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ మండలం గొల్లగూడెంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంగళవారం పర్యటించారు. ఇటీవల అకాలంగా సంభవించిన గాలి దుమ్ములు, అకాల వర్షం కారణంగా రైతు ఆరుగాలం కష్టపడి పండించిన దాన్యం తడిసి ముద్దయింది.నోటి కాడికి వచ్చిన ధాన్యం ఇలా ఒక్కసారిగా నష్టం వాటిల్లడం చేత రైతులు గగ్గోలు పెడుతిన్నారని ,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను గుర్తించి తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి,నాయకులు దగ్గిదేవర వెంకట్ లాల్, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి,కోదూరీ వీర కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇస్నపల్లి అశోక్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## కూసుమంచి ప్రెస్ క్లబ్‌లో రిపోర్టర్ జన్మదిన వేడుకలు

**కూసుమంచి, ఏప్రిల్ 15, (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని కూసుమంచి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో దిశ దినపత్రిక విలేఖరి కొలికపొంగు సతీష్ జన్మదిన వేడుకలను తోటి జర్నలిస్ట్ ఘనంగా జరుపుకున్నారు. ఆయన జన్మదినం పురస్కరించుకొని మండల విలేకరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జర్నలిస్టు కే. సతీష్ కు శాలువాతో సన్మానించి స్వీటు తినిపించారు. ఆయురారోగ్యాలు సిద్ధించాలని నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మండల విలేకరులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు పెండ్ర అంజయ్య, కోశాధికారి గరిణె. నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు సారబుడ్ల గోవిందరెడ్డి, కార్యదర్శులు జల్లేపల్లి వెంకటేశ్వర్లు, మేడవరపు రాంబ్రహ్మం, ప్రచార కార్యదర్శి కొండా శ్రీనివాసరావు, పోశం నాగార్జున, కమిటీ సభ్యులు మాతంగి భార్గవ్, వేముల జనార్దన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరి వీరభద్రం, ఉమా నాయక్, సతీష్ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సోమవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవ రెడ్డి భవన్ నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఎస్ సి వర్గీకరణ జిఓ పాస్ చేసిన సందర్భంగా,భూ భారతి బి సి కులగణన నిర్వహించి బి సి లకు 42 శాతం రిజర్వేషన్ అసెంబ్లీ లో ఆమోదించడం,ఎస్సీ వర్గీకరణ అమలు ద్వార నిరుద్యోగ యువతకు నోటిఫికేషన్ జారీచేసి తద్వార సుమారు 20 వేల ఉద్యోగ పోస్ట్ ల భర్తీ కి అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న నిర్ణయాలకు సంతోషిస్తూ సంబరాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి.శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి సంబురాలు నిర్వహించారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర ఓబిసి వైస్ చైర్మన్ హారిక నాయుడు,జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు



బొడ్డు.బొందయ్య,బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల.వీరభద్రం,మైనారిటీ అధ్యక్షులు హుస్సేన్,సేవాదళ్ అధ్యక్షులు గౌస్, ఐ ఎన్ టి యూ సి అధ్యక్షులు కొత్తా.సీతారాములు,, ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,ఎర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు, లకావత సైదులు, శరత్,లక్ష్మీ,భవాని,రమాదేవి, సుకన్య, సమీరా, నసీమా,చంద్రిక,సుకన్య, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నాయకులు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండలంలో పర్యటించిన సెంట్రల్ రైల్వే బృందం

**కారేపల్లి, ఏప్రిల్ 15, ప్రజా జ్యోతి :** కొత్త రైల్వే లైన్ కింద వ్యవసాయ భూములు,ఇండ్లు కోల్పోతున్న భూ నిర్వాసితులకు తగిన నష్టపరిహారం చెల్లిస్తామని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డిఆర్ఓ రాజేశ్వరి అన్నారు.మంగళవారం డోర్నకల్ టు కొత్తగూడెం రైల్వే రెండవ లైన్ పరిశీలనలో భాగంగా సింగరేణి మండలం లో పర్యటించారు.ఇందులో భాగంగా మూడు గ్రామాలైన కొత్త కమలాపురం,గేట్ కారేపల్లి,కారేపల్లిలో రెండవ రైల్వే లైన్ కింద భూములు,ఇండ్లు కోల్పోతున్న నిర్వాసులతో సింగరేణి గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు.ముందుగా భూములు కోల్పోతున్న ఏరియాని పరిశీలించారు.అనంతరం గ్రామసభలో వారు మాట్లాడుతూ రెండవ లైన్ నిర్మాణంలో భాగంగా ఎవరైతే వ్యవసాయదారులు, ప్రజలు ఇంట్లో కోల్పోతున్నారో వారు ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని,భూములకు తగిన రేటు తోనే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ మూడు గ్రామపంచాయతీలపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న రైతులు తెలపాలని,వాటిని కూడా సరి చేస్తామని అన్నారు.పూర్వీకుల నుండి వ్యవసాయాన్ని నమ్ముకొని, ఇండ్లను ఆసరాగా చేసుకుని జీవిస్తున్నామని, ఇక్కడ నుంచి వెళ్లి వేరే ప్రదేశాల్లో నివాసయోగ్యం కోసం ఇళ్లస్థలాలు కొనుగోలు చేయాలంటే చాలా ఖరీదు తో కూడుకున్న పని అని,ఇప్పుడున్న మార్కెట్ ని ఆసరాగా చేసుకుని తమ భూములకు



రేటును నిర్ధారించాలని రైతులు కోరారు.దీనిపై స్పందించిన స్పెషల్ కలెక్టర్ బాధితులు ఎవరు నష్టపోకుండా పైకం చెల్లిస్తామని, మరొకమారు గ్రామసభ నిర్వహించి అందులో ఎకరానికి రేటు నిర్ధారణ చేస్తామని,రైతులు, స్థానిక ప్రజలు రైల్వే లైన్ ఏర్పాటులో సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు,జిల్లా రెవెన్యూ అధికారి,సింగరేణి మండల తహసీల్దార్ సంపత్ కుమార్,ఆర్ఐ నరసింహారావు,రైల్వే ఏఈ శ్రీకాంత్ రెడ్డి,రైల్వే బోర్డ సిబ్బంది, భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు కార్యాలయంలో కంప్యూటర్ శిక్షణ అభినందనీయం

### నేర్చుకున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్

**నెలకొండపల్లి, ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి :** ప్రజా సమస్యలపై నిత్యం ఉద్యమాలు చేసే కమ్యూనిస్టు కార్యాలయంలో సేవాభావంతో నూతక్కి గంగాధర ఫౌండేషన్ (ఎన్జీఆర్) ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్ అన్నారు. మంగళవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా నడుస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. తొలుత పార్టీ కార్యాలయంలో రెండవ బ్యాచ్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా ఉద్యమ కేంద్రంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ, నెల నెల వైద్య శిబిరం, దివ్యాంగులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ, మహిళలకు



ఉచిత కుట్టు మిషన్ శిక్షణ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడాన్ని తాను మొదటిసారిగా చూస్తున్నానన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎంతోమంది పేద విద్యార్థులు ఆర్థిక భారంతో చదువులు కొనసాగించలేక అర్ధాంతరంగా మానేసిన వారికి ఉచిత కంప్యూటర్ శిక్షణ ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. యువతి, యువకులు తమ తల్లిదండ్రుల పేదరికాన్ని, కష్టాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకొని వారికి అండగా నిలవాలన్నారు. ఉచిత కంప్యూటర్ శిక్షణను మరింత పట్టుదలగా నేర్చుకుని భవిష్యత్తులో మంచి ఉపాధి, ఉద్యోగాలు సాధించేలా సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజంలో భావి భారత పౌరులుగా సన్మార్గంలో నడవడానికి చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానం, ఇతర వృత్తి విద్య కోర్సులు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. విశిష్ట అతిథి జిల్లా ఎన్నారై ఫౌండేషన్ వ్యవస్థాపకులు బయ్యన్న బాబురావు మాట్లాడుతూ యువతి యువకులు ప్రతి ఒక్కరు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, తద్వారా సమాజం పట్ల సరైన అవగాహన పెంచుకోవాలన్నారు. జీవితంలో కంప్యూటర్ శిక్షణతో పాటు ఇతర కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్ చేసుకోవాలన్నారు. సమాజంలో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులను, చుట్టూ ఉన్న పరిసరాలను అధ్యయనం చేస్తూ మరింతగా తమ నైపుణ్యాలను పెంపొందించుకొని వ్యక్తిగత జీవితాలకు అన్వయించుకోవాలన్నారు. తద్వారా సమాజంలో అత్యంత విలువైన సంస్కారవంతమైన జీవితాన్ని గడపడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పైనంపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మందడపు శ్రీనివాసరావు ఫౌండేషన్ నిర్వాహనకు 15 వేల రూపాయలను విరాళంగా అందించారు ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా ట్రస్ట్ జిల్లా చైర్మన్ వంగవీటి కృష్ణారావు, సత్యసాయి సేవా ట్రస్ట్ కన్వీనర్ గెల్ల వెంకటరమణగుప్తా, ఎన్ శ్రీనివాసరావు, ఈగ అనిల్ కుమార్, నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్ కార్యదర్శి కెవి రామిరెడ్డి, ఫౌండేషన్ కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, ఫౌండేషన్ సభ్యులు కొంగర నారాయణరావు, గుత్తాలక్ష్మీ నరసయ్య, కట్టెకోల వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, బెల్లం లక్ష్మి, దండా సూర్యనారాయణ, మందడపుహా శ్రీనివాసరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, కొంగర ప్రభావతి, దివ్యాంగుల జేఏసీ చైర్మన్ పివి చలమయ్య, సామల మల్లికార్జున, తాటికొండ వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండగగాగురువమ్మ తల్లి సర్వయ్యుల కళ్యాణం

**కారేపల్లి, ఏప్రిల్ 15, (ప్రజా జ్యోతి) :** సింగరేణి మండలంలోని పేరుపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న గురువమ్మ తల్లి సర్వయ్యల కళ్యాణం సోమవారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగాపచ్చని తోరణాలతో గురవమ్మ తల్లి దేవాలయం కళకళలాడగా,పూజారి తూములూరు వెంకట శాస్త్రి, శ్రీనుల ఆధ్వర్యంలో పూల పందిరి,పచ్చని తోరణాలు,మంగళ వాయిద్యాలు ,వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా,కమనీయంగా,కన్నుల పండువగా జరిపించారు. ఈ సందర్భంగా వారు అమ్మ వారి కల్యాణం విశిష్టతను భక్తులకు వివరించారు. ఆలయ ధర్మకర్తలు పరస రాధా కిషన్ రావు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. కల్యాణోత్సవంతో ఆలయ ప్రాంగణం భక్తుల తో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో రావూరి



శ్రీనివాసరావు, మల్లెల నాగేశ్వరరావు ,ఆలయ కమిటీ చైర్మన్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ కే లోతు యుగంధర్, బుడిగ సత్యనారాయణ, బోళ్ల గురవయ్య ,పుట్టా నాగేశ్వరరావు, బండారి ఉపేందర్, నల్ల మూతి కోటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, మధ్యాహ్నం శ్రీనివాసరావు,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో 76మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి

**కూసుమంచి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజలకు అండగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనతో ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో మండలంలోని 76 మంది లబ్ధిదారులకుసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వెళ్ళి వైద్య సేవలు పొందిన అనంతరం ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ గా ప్రభుత్వం చేయూతను అందిస్తుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద ప్రజలను ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర కాలంలో వేలాది మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి



సురేష్, కాంగ్రెస్ నాయకులు జూకూరి గోపాల్ రావు, పెంద్ర అంజయ్య, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, ఇంటూరి పుల్లయ్య, చాట్ల పరుశురాం, కొండా శ్రీనివాస్ రావు, కంచర్ల జీవన్ రెడ్డి, లింగారెడ్డి, బానోతు రవి, బీష్మాచారి, మల్సూరు, చందర్, రాంరెడ్డి, బానోతు రాములు నాయక్, శేఖర్ రెడ్డి, ముద్రబోయిన సత్యనారాయణ, ఐతగాని నాగేశ్వరరావు, ఐతగాని రాంగోపాల్, వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

### కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**కూసుమంచి, ఏప్రిల్ 15, (ప్రజా జ్యోతి)** అగ్నిప్రమాదాల పట్ల ప్రజలందరు జాగ్రత్తగా ఉండాలని, అగ్ని నివారణ పట్ల ప్రజలందరు అవగాహన కల్గి ఉండాలని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు. మంగళవారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో కూసు మంచి అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ను భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఫైర్ అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలంలో ఎక్కువగా అగ్నిప్రమాదాలు అధికంగా జరిగే అవకాశం ఉంటుందని, అందుకే ప్రజలందరు తప్పకుండా అగ్ని నివారించడంపై అవగాహన కల్గి ఉండటం ఎంతో అవసరం అని అన్నారు. అలాగే ఇండ్లలో కూడా గ్యాస్ ప్రమాదాలు జరుగుతుంటాయని, వాటి పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని, అవగహాణ కల్గి ఉండాలని, ఏదైనా ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగితే తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్ 101 కు లేదా 8712699286, 8712699287 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి ప్రమాదం గురించి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ నాయకులు జూకూరి గోపాలరావు, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, బొల్లం పల్లి సుధాకర్ రెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, పెంద్ర అంజయ్య, చాట్ల పరుశు రాం, కొండా శ్రీనివాస్ రావు, మంచానాయక్, మల్లిఖార్జున్, బారీ వీరభ ద్రం, జనార్థన్ గౌడ్, విష్ణు, శ్యామ్ సుందర్ రెడ్డి, బానోతు రవికుమార్, వడ్తియా సెట్రామ్ నాయక్, బానోతు సత్యం, హరి తదితరులు పాల్గొన్నారు.



## జీళ్ళచెరువు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి



**కూసుమంచి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు కూసుమంచి మండల క్యాంపు కార్యాలయంలో జీళ్ళచెరువు గ్రామపంచా యతీ లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. జీళ్ళచెరువు పంచా యతీకి చెందిన దొంతగాని మంగమ్మకు రూ. 57,500, కిన్నెర వీరబాబుకు రూ. 30,000, పెంద్ర ఉపేంద్రమ్మకు రూ. 37,500, ఇంటూరి వెంకటే శ్వర్లు మొత్తం నలుగురికి సీఎం ఆర్ఎఫ్ చెక్కులు మంజూరైయ్యాయి. ప్రభుత్వం ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం క్యాంపు కార్యాల యంలోను లబ్ధిదారులకు ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని మన ప్రభుత్వం ద్వారా పాలేరు నియోజ కవర్గ ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేద కుటుంబాలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, కంచర్ల జీవన్ రెడ్డి, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, బొళ్ళంపల్లి సుధాకర్ రెడ్డి, చాట్ల పరుశురాం, బానోతు రవి నాయక్, జీళ్లచెరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటూరి పుల్లయ్య,ఐతగాని నాగేశ్వరరావు, కొండా శ్రీనివాస్ రావు, ముద్రబోయిన సత్యనారాయణ, రాంగోపాల్, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్టేడియంలలో కోచ్‌ల నియామక దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా యువజన క్రీడల అధికారి తుంబర సునీల్ కుమార్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి)** జిల్లా యువజన, క్రీడల కార్యాలయం ఆధ్వర్యం లో జిల్లా లో క్రీడల పట్ల ఆసక్తి గల విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇచ్చి నైపుణ్యత గల క్రీడాకారులుగా తీర్చిదిద్ది జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో పాల్గొని రాణింప చేయవలెనని భావించి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లాలో ఈ దిగువ తెలిపిన స్టేడియం లలో కోచ్ లను నియమించుటకు గాను అర్హులైన కోచ్ ల నుండి దరఖాస్తులను ఆహ్వానించ నైనది. కావున ఆసక్తి గల కోచ్ తమ దరఖాస్తులను ఫోటో మరియు సర్టిఫికేట్స్ తో సహా జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయం లో తేదీ. 22.4.2025 లోపు స్వయంగా అందజేయవలెనని కోరనైనది.

# రైతులతో.. రాజకీయమా..!

(మొదటి పేజీ తరువాయి..)

లేకుండా, గ్రామాలలో గల కాంగ్రెస్ నాయకుల వద్ద ఉంచి వారికి ఇష్టమైన వారికి ఇస్తున్నారని,ఖాళీ సంచుల కోసం కాంగ్రెస్ పార్టీలోని రెండు గ్రూపులు అధికారుల ఎదుటనే ఘర్షణ పడ్డారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వము హయాంలో పశ్చిమ బెంగాల్ నుంచి సంచులను తెప్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యమును కొనుగోలు చేసామని తెలిపారు.రైతు రాజ్యంగా కాంగ్రెస్ పాలనని మాయమాటలు చెప్పి రైతులను ఆగమాగం చేసిందని అన్నారు. ధాన్యం బస్తాలను ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇళ్లల్లో ఉంచి రాజకీయాలు చేస్తున్నారని ఎన్నడూ లేని విధంగా రైతులపై రాజకీయం చేస్తున్నారని అన్నారు. కనీసం కలెక్టర్ కానీ జిల్లా అధికారులు కానీ మండల అధికారులు కానీ ఇంత పెద్ద ఎత్తున రైతులకు నష్టం కలిగితే కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పాపాన పోలేదని,రాబోయే కాలంలో రైతులు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి జిల్లాకు ఏమి ఉపయోగం లేదని మంత్రులందరూ ఆకాశంలో హెలికాప్టర్ల మీద తిరగడమే సరిపోతుందని భూమిని నమ్ముకున్న రైతుల కోసం భూమ్మీదికి దిగాలని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు,సత్తుపల్లి మునిసిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్,సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు,మాజీ జడ్పిటిసి సభ్యులు కట్ట అజయ్ కుమార్, లక్కినేని రఘు,తల్లాడ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డం వీరమోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్ కల్లూరు,తల్లాడ మండల నాయకులు పెద్దబోయిన. మల్లేశ్వరరావు,కాటంనేని వెంకటేశ్వరరావు,రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,పెడకంటి రామకృష్ణ, షేక్ కమ్లి,కొరకొప్పు ప్రసాద్,సీఎచ్ కిరణ్ కుమార్,అజ్మీర జమలయ్య, ఖమ్మంపాటి రమేష్,వాసిన నారాయణరావు, గంగవరపు. శ్రీనివాసరావు,కళ్యాణపు కొండలరావు,నందిగాం ప్రసాద్, రాఘవులు,బానోత్ కృష్ణ,నేపాల్ కృష్ణ, బారిష్టర్, షరాబు వెంకటేశ్వరావు,వీరకృష్ణ,నాగయ్య, వీరయ్య, వెంకటేశ్వర్లు,పుల్లయ్య బంజార,గొల్లగూడెం గ్రామ రైతులు, మండల రైతులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

